# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 39 | పేజీలు: 5 | వెల: రూ.4/- | బుధవారం 1 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## అక్టోబర్‌లోనూ దంచికొట్టనున్న వర్షాలు

**వెల్లడించిన భారత వాతావరణశాఖ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే ఉదయం)**

వర్షాకాలం సీజన్ మంగళవారంతో ముగిసింది. ఈ సమయంలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఎనిమిది శాతం ఎక్కువ వర్షాపాతం నమోదైందని భారత వాతావరణశాఖ చీఫ్ మృత్యుంజయ్ మోహాపాత్ర వెల్లడించారు. రుతుపవనాల సీజన్‌లో మంచి వర్షాలు కురిశాయని.. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడడం సహా అనేక విపత్కర ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. దేశవ్యాప్తంగా నాలుగు నెలల కాలంలో సాధారణ వర్షాపాతం 868.6 మిల్లీమీటర్లతో పోలిస్తే 937.2 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందన్నారు. సాధారణం కంటే 8శాతం ఎక్కువగా ఉ ందన్నారు. నైరుతి రుతుపవనాల తిరోగమనం తర్వాత అక్టోబర్ మాసంలో భారత్‌లో సాధారణం కంటే 15శాతం ఎక్కువ వర్షాపాతం నమోదవుతుందని వాతావరణశాఖ అంచనా వేసింది.



## ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

**రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్ బహూకరణ**

**జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన క్రికెటర్**

**తిలక్ వర్మను అభినందించి, సన్మానించిన ముఖ్యమంత్రి**

**క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి సీఎంను కలిసిన తిలక్ వర్మ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే ఉదయం)**

ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ... సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సరూర్ నగర్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.




హైదరాబాద్ సిపి గా వీసీ సజ్జనార్ పదవి బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సజ్జనార్ బాధ్యతలు చేపట్టారు.

# 5వ తేదీ నాటికి అభ్యర్థుల పేర్లు పంపండి

**ఒక్కో జడ్పీటీసీ స్థానానికి ముగ్గుర్ని ప్రతిపాదించాలి**

**మంత్రులు, డీసీసీ అధ్యక్షులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన**






**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ స్థానాలకు అభ్యర్థుల పేర్ల జాబితాలను అక్టోబరు 5వ తేదీ నాటికి పీసీసీకి పంపాలని మంత్రులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అన్ని జిల్లాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులతో సంప్రదించి ప్రతి జడ్పీటీసీ స్థానానికి ముగ్గురు బలమైన.. అర్హులైన అభ్యర్థులను గుర్తించాలని స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం జూమ్ ద్వారా సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. రేవంత్ మాట్లాడుతూ అన్ని రకాలుగా పరిశీలించి గెలిచే అవకాశాలున్న అభ్యర్థులను 6, 7 తేదీల్లో పీసీసీ ఎంపిక చేస్తుందని వివరించారు. ఎక్కడా చిన్న పొరపాటు కూడా చేయవద్దని, గెలుపే

..మిగతా 2లో



దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దంపతులు.

## గ్రూప్-1లో ప్రతిభ చాటిన గిరిజన బిడ్డ సబిత

**వార్డ్ ఆఫీసర్ నుంచి డీఎస్పీగా గ్రూప్-1లో ర్యాంకు సాధించిన గిరి పుత్రిక**

**ప్రతిభకు పేదరికం అడ్డు కాదు.. లక్ష్యసాధన తోనే గ్రూప్ -1లో విజయం**



డీఎస్ పి గా నియమితులైన బానోతు సబిత



తల్లిదండ్రులతో డీఎస్పీ నియామక పత్రాన్ని చూపిస్తున్న సబిత.



భర్త సంతోష్ కుమార్, అత్తమామలతో సబిత

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (నాగారం మున్సిపల్) సెప్టెంబర్ 30 మంగళవారం (నమస్తే ఉదయం )**

గ్రూప్ -1 లో ప్రతిభ చాటి డి.ఎస్.పి ఉద్యోగాన్ని సాధించింది గిరి పుత్రిక.ప్రతిభకు పేదరికం అడ్డు కాదని ఓ గిరిజన మహిళ గ్రూప్ -1 లో సత్తా చాటారు. మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న బానోతు సబిత గ్రూప్-1 ర్యాంకు సాధించి డీఎస్పీగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. వెలువడిన గ్రూప్ -1 ఫలితాల్లో భానోత్ సబిత 465 మార్కులు సాధించి, 303 ర్యాంకు పొందారు. యాదాద్రి జిల్లా బొమ్మలరామారం మండలం పాండు తండాకు చెందిన ధరావత్ హరి నాయక్, శాంత దంపతులకు ఏడుగురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉ న్నారు. అత్యంత పేదరికంలో పుట్టిన హరి నాయక్ భవన నిర్మాణ రంగంలో కమిషన్ ఏజెంట్గా పనిచేస్తున్నారు. శాంత మాత్రం వ్యవసాయ కూలీగా పనిచేస్తూ పిల్లలు విద్యాభివృద్ధిలో రాణించేలా అందరిని తీర్చిదిద్దారు. దంపతులు పడ్డ కష్టాలు వారి పిల్లలకు రాకూడదని ఎంతో కష్టపడి అందరికీ ఉన్నత విద్యను అందించారు. 3 వ సంతానమైన సబిత తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను చూశారు. తల్లిదండ్రులకు అండగా నిలిచేందుకు చదువే లక్ష్యం అని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని నిశ్చయించుకున్నారు.

### మొదటి ఉద్యోగం.....

బానోతు సబిత రెవిన్యూ శాఖలో 2019 లో వీఆర్వో గా ఉద్యోగం సాధించారు. 2023 లో వ్యవసాయ శాఖలో వ్యవసాయ శాఖ అధికారిణిగా రెండవ ఉద్యోగం చేశారు. 2024 లో మున్సిపల్ శాఖలో నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో వార్డు ఆఫీసర్ గా పనిచేస్తూ గ్రూప్-1 కు సిద్ధమయ్యారు.

### బానోత్ సంతోష్ తో వివాహం...

యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం రామోజీ నాయక్ తండా కు చెందిన భాను సంతోష్ కుమార్ తో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. తన భర్త ప్రోత్సాహంతో ఉద్యోగం చేసుకుంటూ ప్రయాణ సమయంలో ఫోన్ ద్వారా ఆన్లైన్ తరగతులు వింటూ గ్రూప్-1 పరీక్షకు సిద్ధమైనట్లు సబిత తెలిపారు. పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరాలన్న తన లక్ష్యం నెరవేరినందుకు సంతోషం వ్యక్తం చేశారు. తన తల్లిదండ్రులతో పాటు భర్త అత్తమామల సహకారంతో చదివి ర్యాంకు సాధించినట్లు చెప్పారు. గిరిజన కుటుంబంలో పుట్టిన తాను తండాలో సరైన వసతులు లేక జీవనోపాధికి వలసలు వెళ్లే తండా ప్రజలకు తన వంతు సహకారం అందిస్తానని ఆమె వెల్లడించారు.



## పకడ్బందీగా ఎన్నికల విధులు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలి: జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**ఎన్నికల నియామవళి పైన పూర్తి అవగాహన ఉండాలి**

జనగామ, సెప్టెంబర్ 30 (నమస్తే ఉదయం): ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయము గా పని చేయాలనీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లి తెలిపారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కి సంబంధించి నోడల్ అధికారులకు, రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకి ఎన్నికల విధులు, బాధ్యత లు, నియమ నిబంధన ల పైన శిక్షణ కార్యక్రమం మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యి మాట్లాడుతూ...ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.అధికారులు తమకు ఇచ్చిన

..మిగతా 2లో

# స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహిస్తాం: కలెక్టర్ సి.నారాయణరెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(నమస్తే ఉదయం) స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహిస్తామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారంపాత్రికేయుల సమావేశంలో స్థానిక ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగానిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.స్థానిక ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనానియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని తెలిపారు. నోటిఫికేషన్ అక్టోబర్ 9 నవస్తుందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ %- ×% కు సంబంధించి అక్టోబర్ 9 వతేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకునామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, అదేరోజు సాయంత్రం 5 గంటల తరువాత చెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబితవిడుదల చేయడం జరుగుతుందన్నారు. అప్పీళ్ళకు అక్టోబర్ 13 చివరి తేదీ,అప్పీళ్ళ పరిష్కారణకు అక్టోబర్ 14 చివరి తేదీ, అభ్యర్థిత్వము ఉపసంహరణచివరి తేదీ అక్టోబర్ 15, పోటీ చేయు అభ్యర్థుల జాబితా అక్టోబర్ 15 నప్రచురించడం జరుగుతుందని, అక్టోబర్ 23 న మొదటి పోలింగ్ జరుగుతుందనితెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ %-××% కు సంబంధించి అక్టోబర్ 13వతేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకునామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, 16వ తేదీన నామినేషన్ల పరిశీలన, అదేరోజు సాయంత్రం 5 గంటల తరువాత చెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబితవిడుదల చేయడం జరుగుతుందన్నారు. అప్పీళ్ళకు అక్టోబర్ 17 చివరి తేదీ, అప్పీళ్ళ పరిష్కారణకు అక్టోబర్ 18 చివరి తేదీ, అక్టోబర్ 23 న మొదటి పోలింగ్ జరుగుతుందని, అభ్యర్థిత్వము ఉపసంహరణ చివరి తేదీ అక్టోబర్ 19, పోటీ చేయు అభ్యర్థుల జాబితా అక్టోబర్ 19న ప్రచురించడం జరుగుతుందని, అక్టోబర్ 27 న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ ఫేజ్ %- ×% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 17వ తేదీ నుండి 19వతేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, 20 న నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం 5 గంటల తరువాత చెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబిత విడుదల చేయడం జరుగుతుందన్నారు. అప్పీళ్ళకు అక్టోబర్ 21 చివరి తేదీ, అప్పీళ్ళపరిష్కారణకు అక్టోబర్ 22 చివరి తేదీ, అభ్యర్థిత్వము ఉపసంహరణ చివరి తేదీ అక్టోబర్ 23 పోటీ చేయు అభ్యర్థుల జాబితా అక్టోబర్ 23న ప్రచురించడం జరుగుతుందని, అక్టోబర్ 31న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ ఫేజ్ ఫేజ్ %-××% కు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, 24వ తేదీన నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం 5 గంటల తరువాత చెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబిత విడుదల చేయడం జరుగుతుందన్నారు. అప్పీళ్ళకు అక్టోబర్ 25 చివరి తేదీ, అప్పీళ్ళ పరిష్కారణకు అక్టోబర్ 26 చివరి తేదీ, అభ్యర్థిత్వము ఉపసంహరణ చివరి తేదీ అక్టోబర్ 27, పోటీ చేయు అభ్యర్థుల జాబితా అక్టోబర్ 27న ప్రచురించడం జరుగుతుందని, నవంబర్ 4న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికలలో తమ సహకారం అందించిన విధంగానే ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందించాలని పాత్రికేయులను కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘంపురం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మాట్లాడుతున్న గుడి వంశీధర్ రెడ్డి

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

### గ్రూప్ రాజకీయాలకు తావులేకుండా ఏకాభిప్రాయం నిర్ణయంతో అభ్యర్థులను ఎన్నుకోవాలి

### నాకు అవకాశం రాకున్నా నన్ను నమ్ముకున్న పార్టీ నాయకులను గెలిపించుకునే భాధ్యత నాపై ఉంది

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభివృద్ధియే రేపు స్థానిక సంస్థల గెలుపుకు నాంది పలకాలి: మాజీ జెడ్ పి టి సి గుడి వంశీధర్ రెడ్డి

జనగామ, సెప్టెంబర్ 30 (నమస్తే ఉదయం): జిల్లా లోని లింగాల ఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో లింగాలఘంపురం మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో మంగళవారం నాడు మండలం లోని వివిధ గ్రామాల నుండి సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌరవ శాసన సభ్యులు కడియం శ్రీహరి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపు కొరకై కృషి చేయాలన్నారు.నాకు అవకాశం రాకున్నా నాతో పాటుగా కలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్న ప్రతి నాయకునికి సముచిత గౌరవం దక్కే విధంగా నా పూర్తి సహకారం ఉంటుందన్నారు.నియోజవర్గంలో అభివృద్ధి ఎజెండాగా గౌరవ శాసనసభ్యులు కడియం శ్రీహరి నాయకత్వంలో నియోజవర్గంలో ఆదర్శవంతమైన పాలన అందిస్తూ, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే రేపటి రానున్న ఎన్నికల ఫలితాలు రెఫరెండంగా నిలవాలన్నారు.మండలంలో మొట్టమొదటిసారి గోదావరి జలాలతో అన్ని చెరువులు నింపడంతో, రెండో పంటకు కూడా జలాశాయాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. మండలంలో వివిధ గ్రామాల ఎస్సి కాలనీల నందు 2.75 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.. జీడికల్ నుండి జనగామకు డబల్ బిటి రోడ్డు మంజూరు చేయడం, రెండు సంవత్సరాల కాలంలోనే మెజార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోగలిగామన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం మెండుగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు, ఏఎంసి వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల విధులు

మొదటి పేజీ తరువాయి...

హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణం గా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు.నామినేషన్ల స్వీకరణ నుండి ఫలితాల ప్రకటన వరకు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు చెక్ లిస్ట్ తయారు చేసుకోవాలన్నారు.మోడల్ కోడ్ ప్రతులు రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు అందించి వాటిని అమలు చేసేలా చూడడం, ఎన్నికల ఖర్చుకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించడం,మొదల గు అంశాల పైన ఎన్నికల నియమ నిబంధనలపైన పట్టు ఉండాలన్నారు.అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్( స్థానిక సంస్థ లు) మాట్లాడుతూ... మ్యాన్ పవర్, బ్యాలట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, మాడల్ కోడ్ అఫ్ కండక్ట్, బ్యాలట్ పేపర్ ముద్రణ తదితర ఎన్నికల నిర్వహణ బాధ్యత లను చేపట్టే నోడల్ అధికారులు తమ విధులను జాగ్రత్త గా నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా పరిషత్ అదనపు సీఈఓ సరిత, ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వో లు, ఏ ఆర్వో లు, మాస్టర్ ట్రైనర్ లు రామరాజ్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు



## దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడా: తిలక్ వర్మ

శేరిలింగంపల్లి: సెప్టెంబర్ 30, (నమస్తే ఉదయం ) దేశాన్ని గెలిపించాలనే లక్ష్యం తోనే ఆడాను. శేరిలింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం తిలక్ వర్మ పాక్ తో జరిగిన ఫైనల్ మ్యాచ్ అనుభవాలను పంచుకున్నారు. అంతకు ముందు తాను శిక్షణ పొందిన లేగల క్రికెట్ అకాడమీని తిలక్ వర్మ సందర్శించి సహచర క్రికెటర్లతో ముచ్చటించారు. ఇండియాను గెలిపించడమే టార్గెట్‌గా పెట్టుకుని పాక్‌పై ఆడాన్నాడు. సహచరులు అవుటై పెవిలియన్ పడుతున్న మ్యాచ్‌ను గెలిపించి తీరాలనే పట్టుదలతో ఆడాన్నారు. విరాట్ కోహ్లీ నాకు ఎంతో స్ఫూర్తినిచ్చారు. కోహ్లీతో నన్ను పోల్చడం గర్వంగా అనిపిస్తోందని ఆనందం వ్యక్తి చెశారు. భారత జట్టులో అద్భుతమైన బౌలర్లు ఉన్నారు. ఆసియాకప్ ఫైనల్‌లో గెలవడం ఆనందంగా ఉంది. మ్యాచ్ అడుతున్నంత సేపు మా కళ్ల ముందు దేశమే కనిపించిందని చెప్పారు..ప్రతి మ్యాచ్‌లో మా వ్యూహాలు మార్చుకుంటూ గెలుపు కోసం కృషి చేశామని అందరి సమష్టిగా కష్టపడ్డడం వలనేవిజయం సాధ్యం అయిందని వర్మ వివరించారు. చాలా ఒత్తిడిలో నేను బ్యాటింగ్ చేశానని దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతోనే ఆడాను అని తిలక్ వర్మ వివరించారు. నా తల్లిదండ్రుల ప్రోత్సాహం కోచ్ సహకారం వలనే క్రికెట్ లో రాణించడం జరిగిందని అన్నారు. వివరించారు ఈకార్యక్రమంలో వర్మ కోచ్ సలీమ్, లేగల క్రికెట్ అకాడమీ యజమాని వెంకట రెడ్డి తోపాటు పలువురు క్రికెటర్లు పాల్గొన్నారు.



శివరాం పల్లిలో సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్

## అభివృద్ధిలో నాణ్యత పాటించాలి

### కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్


రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30(నమస్తే ఉదయం) డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తూ అభివృద్ధి పనులు నాణ్యత లోపించకుండా చేపడుతున్నామని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ అన్నారు. శివరాంపల్లి లోని శ్యామల నగర్ లో చేపడుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ అర్చన స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అర్చన మాట్లాడుతూ... లక్షలాది రూపాయలు వెచ్చించి చేపడుతున్న సిసి రోడ్డు పనులు నాణ్యత లోపించకుండా చూడాలని అధికారులకు సూచించారు. స్థానిక ప్రజలు అభివృద్ధి పనులు జరుగుతున్నప్పుడు భాగస్వాములు కావాలని కోరారు.



పోచారం మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అందజేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి....

## దసరా సంబరాలను ఆనందంగా జరుపుకోవాలి: మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( పోచారం మున్సిపాలిటీ ) సెప్టెంబర్ 30 ( నమస్తే ఉదయం ) దసరా పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు సందీపరెడ్డి ఆధ్వర్యంలో నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొని పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల అనుకూలంగా దసరా వేడుకలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆయన మున్సిపాలిటీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాంపల్లిలో అంగరంగ వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( నాగారం మున్సిపాలిటీ ) సెప్టెంబర్ 30 మంగళవారం ( నమస్తే ఉదయం ) నాగారం మున్సిపాలిటీ పరిధి రాంపల్లి లోని శ్రీ మహంకాళి దేవాలయం 33వ శ్రీ దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. శనివారం 9 వ రోజు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి ఆకారంలో ప్రజలకు దర్శనం ఇచ్చారు. చుట్టుపక్కల కాలనీ నుంచి రాంపల్లికి తరలివచ్చి శరన్నవరాత్రి ఉత్సవాలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కొంగు బంగారం గా వెలుగొందుతున్న శ్రీ మాంకాళి అమ్మవారిని దర్శించుకునే మహాభాగ్యం భక్తులకు లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నారు. కొలిచి మొక్కిన వారి కోరికలు తీర్చే అమ్మవారుగా ప్రసిద్ధి చెందుతున్నారని ఆలయ కమిటీ చైర్మన్ ఎలాసాని భూమయ్య యాదవ్ తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు మంచాల మహేందర్, ప్రధాన కార్యదర్శి కొండేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి మీసాల ఎల్లమయ్య, అన్నదానంలో పాల్గొన్న భవానీలు మౌనిక, రోజా, పవిత్ర, శైలజ, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## 5వ తేదీ నాటికి అభ్యర్థుల పేర్లు పంపండి

మొదటి పేజీ తరువాయి...

లక్ష్యంగా పనిచేయాలని మంత్రులకు సీఎం సూచించినట్లు సమాచారం. ఇప్పటి నుంచే ప్రచారంపై నేతలంతా దృష్టిపెట్టాలని ఆయన చెప్పినట్లు నేతలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్‌రెడ్డి సూచించారని పార్టీవర్గాలు వెల్లడించాయి. బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు, జీఓ జారీతో వెనుకబడిన వర్గాలకు జరిగే మేలు గురించి చెప్పాలని నిర్ణయించినట్లు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. అన్ని జడ్పీటీసీ స్థానాలకు జిల్లా ముఖ్యనేతలు ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎంపిక చేయాలని, ఎక్కడైనా భిన్నాభిప్రాయాలు తలెత్తితే పీసీసీ తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన వివరించారు. అభ్యర్థుల ఎంపిక మొదలుకుని ప్రచారం, గెలుపు వరకు అందరూ సమష్టిగా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎంపీటీసీ స్థానాలకు ఎక్కడికక్కడ జిల్లా నేతలే అభ్యర్థులను ఎంపిక చేయాలని, ఎక్కడైనా పోటీ అధికంగా ఉంటే పీసీసీ దృష్టికి తేవాలని సమావేశంలో నిర్ణయించినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. నామినేషన్ల స్వీకరణ ప్రారంభమయ్యేలోగా అభ్యర్థుల ఎంపిక పూర్తి చేయాలని పార్టీ యోచిస్తోంది.

## విద్యుత్ సిజిఎం రెవెన్యూ కార్యాలయంలో

# ఘనంగా శ్రీ దుర్గామాత పూజలు

హైదరాబాద్, సెప్టెంబర్ 30(నమస్తే ఉదయం) శ్రీ దుర్గా మాత ఆశీస్సులతో విద్యుత్ సంస్థ అభ్యున్నతి చెంది ఉద్యోగులు సుఖ సంతోషాలతో ఉండాలని టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ఫైనాన్స్ పి కృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సిజిఎం రెవెన్యూ విభాగంలో ఏర్పాటుచేసిన దుర్గామాత పూజా కార్యక్రమంలో టీజీ ఎస్పీడీసీఎల్ పి కృష్ణారెడ్డి(డైరెక్టర్ ఫైనాన్స్), కే సుధా మాధురి (ఫైనాన్స్) లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఫైనాన్స్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ... విద్యుత్ వినియోగదారులు అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉంటూ సంస్థకు తోడ్పాటున అందించాలన్నారు. ఈ పూజ కార్యక్రమంలో సిపిఎం ( రెవెన్యూ ) కే శోభారాణి (రెవెన్యూ), జిఎం (ఫైనాన్స్) పి మంజుల, అకౌంట్ ఆఫీసర్ యూనియన్ నాయకులు కర్ణాకర్ రెడ్డి లు పాల్గొన్నారు



డైరెక్టర్ ఫైనాన్స్ కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న సిజిఎం ఫైనాన్స్ సుధా మాధురి



విద్యుత్ సిజిఎం (రెవెన్యూ) కార్యాలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న డిఎఫ్ కృష్ణారెడ్డి



పదవి విరమణ చేసిన డిఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు సన్మానం చేసి మెమొంటో అందజేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

## ఉద్యోగ జీవితంలో

# పదవి విరమణ తప్పనిసరి:

### కలెక్టర్ సి.నారాయణరెడ్డి

### డాక్టర్ వెంకటేశ్వరరావు విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేశారు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(నమస్తే ఉదయం) పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు పదవి విరమణ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో పదవి విరమణ కార్యక్రమం నిర్వహించి డాక్టర్ వెంకటేశ్వరరావు ను సన్మానించారు. ఈ సందర్బంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ... పదవి విరమణ అనేది ప్రతి ప్రభుత్వ ఉద్యోగిజీవితంలో తప్పనిసరని, తన ఉద్యోగ జీవితంలో ఎలాంటి అవరోధం లేకుండా విధి నిర్వహించడం జరిగిందన్నారు. పదవీ విరమణ తర్వాత మీ జీవితంఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కొత్తఅధ్యాయం మీకు ప్రశాంతతను, సంతోషాన్ని ఇవ్వాలని ఆశిస్తున్నాను. పదవివిరమణ కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డిఆర్ఓ సంగీత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వర్షాలకు పడిపోయిన భారీ రావి చెట్టు

# నేలకొరిగిన మహా వృక్షం

మల్దకల్, సెప్టెంబర్30(నమస్తే ఉదయం)గత కొంతకాలంగా కురుస్తున్న వర్షాలతో మహా వృక్షం నేలకొరిగింది. సుమారు 100 ఏళ్ల నాటి రావి చెట్టు మంగళవారం ఉదయం నేలకొరిగింది. ఈ ఘటన మంగళవారం మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎన్నో సంవత్సరాల క్రింద నాటిన మొక్క నేడు మహా వృక్షమై ఎన్నో పక్షులకు, ఎంతో మంది మనుషులకు ఆశ్రయమిస్తూ వచ్చింది. వేసవికాలంలో గ్రామస్తులకు చలువనీడ నిస్తున్న మహా వృక్షం నేలకొరగడంతో గ్రామస్తులు ఆవేధనకు గురయ్యారు. ఈ మహా వృక్షం కింద జ్ఞాపకాలను మదిలో నెమరువేసుకుంటూ విచారవ్యక్తం చేశారు.



# అక్రమ వారసుల ఇనామి భూమి కబ్జాను అడ్డుకోవాలి

### స్వలాభం కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారంగా దేవుని భూమిపై కబ్జాదారుల కన్ను

### కబ్జాదారులపై చర్యలు తీసుకొని దేవాలయ భూమిని రక్షించాలి

### అదనపు కలెక్టర్ కు నీలహళ్లి గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేసిన గొంగళ్ళ రంజిత్ కుమార్.

గద్వాల జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 30 (నమస్తే ఉదయం)ధరూర్ మండలంలోని నీలహళ్లి గ్రామంలో రాజకీయ నాయకుల అండదండలతో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థాన ఇనాం భూమి ఆక్రమణకు గురైందని, వెంటనే కబ్జాకు గురైన భూమిని కాపాడాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ మంగళవారం గ్రామస్థులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో 335 సర్వే నెంబ ర్ లోని 5ఎకరాల 16గుంటల ఇనాం భూమిని గ్రామంలో ఉన్న ఇరువర్గాల రాజకీయ పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుస్తూ కబ్జాకు పాల్పడటమే కాగా గ్రామస్థులను నయవంచనకు గురిచేస్తూ అన్యాయానికి ఒడిగట్టారని తెలిపారు. ఎవరైతే ఆంజనేయస్వామి దేవస్థానానికి పూజారిగా సేవ చేస్తారో, వారు ఈ భూమిలో ఉపాధికి వ్యవసాయం చేసుకునే అవకాశం ఉందన్నారు. గత 25 సంవత్సరాలకు పైగా ఈ భూమిపైకి ఎవరూ రాలేదని, ఇదే తరుణంలో రాజకీయ నాయకులు ఏకమై కుట్రకు పాల్పడి ఇనాం భూమిలో రాత్రికిరాత్రే కంప పొదలను తొలగించి చదును చేసి ఆక్రమణకు పాల్పడ్డారని తెలిపారు. ఇనాం భూమి కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ కొంతమంది భూ కబ్జాదారులు సంబంధంలేని కిష్టాచారి అనే వ్యక్తిపై గ్రామానికి సంబంధించి ఇనాం భూమిని దత్తపుత్రుడిగా చిత్రీకరించి కొత్త నాటకానికి తెరతీస్తూ భూ కబ్జాదారులు కిష్టాచారిపై రిజిస్ట్రేషన్ చేయడం అన్యాయమని అన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి భూ కబ్జాదారులపై చర్యలు తీసుకొని ఆలయ భూమిని కాపాడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు, మండల నాయకులు మునెప్ప,మీసాల కిస్టన్న, భూపతి నాయుడు,ఉరుకుందు, గువ్వల వీరష్ కృష్ణ, వీరితో పాటు గ్రామస్తులు జగదీష్, పెద్ద ఇస్మాయిల్,రేలంగి,మని, గూప హనుమంతు,బోయ నర్సింహులు,చిలుక మునెప్ప, బంగారు మల్లేష్, బోయ వీరెష్,తదితరులు పాల్గొన్నారు.




ఎంబీబీఎస్ సీటు సాధించిన క్రిష్ణ ను సన్మానిస్తున్న గ్రామస్తులు

# ఎంబిబిఎస్ సీటు సాధించిన ఉలిగేపల్లి విద్యార్థిని సన్మానించిన గ్రామ ప్రజలు

### నీట్ లో మెరిసిన నిరుపేద విద్యార్థి

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30 ( నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామానికి చెందిన కురవ తిములమ్మ కురవ జయన్న దంపతులు కుమారుడు కురువ క్రిష్ణ ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు సాధించి ఆదిలాబాద్ జిల్లా మెడికల్ కాలేజీలో సీటు సాధించారు. అదేవిధంగా గ్రామం నుండి మొట్టమొదటిసారిగా మెడిసిన్ లో ఎంబిబీఎస్ సీట్ సాధించడం పట్ల ఉలిగేపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే ఇష్టంతో కష్టపడి మన గ్రామంలో విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని భీముడు ప్రశంసించడం జరిగింది, ఇట్టి సన్మాన కార్యక్రమంలో భీముడు,హనుమంతు, జంగిలన్న, జైపాల్, తిమ్మారెడ్డి, టమాట తిమ్మప్ప, నర్సింలు, కురవ నాగప్ప, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.



కొత్తకోట పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న బి ఆర్ ఎస్ నాయకులు

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కొత్తకోట, సెప్టెంబర్ 30(నమస్తే ఉదయం) దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు కొత్తకోట పట్టణ కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ తెలంగాణ చౌరస్తాలో వనపర్తి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ఆధ్వర్యంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణ, మండల స్థాయి నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి టపాకాయలు పేల్చి వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పొగాకు సుకేశిని విశ్వేశ్వర్ ,ఉమ్మడి జిల్లా సీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి ,రైతు సంఘం అధ్యక్షులు కొండా రెడ్డి ,కొత్తకోట మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు,గాడిల ప్రశాంత్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చింతలపల్లి బాబురెడ్డి,ఎద్దుల నాగేష్,బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు నెహ్రూ,కొత్తకోట మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి, పద్మా అయ్యన్న,చీర్ల నాగన్న సాగర్, ఎరుకలి తిరుపతయ్య,రాములు యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్ ,సుజాత శ్రీనివాస్,సింగల్ విండో డైరెక్టర్లు బాలకృష్ణారెడ్డి,భాస్కర్,మాజీ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి కృష్ణయ్య గౌడ్, గ్రామ, పట్టణస్థాయి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రవర్తన నియామావళి పకడ్బందీగా అమలు చేయాలి




ఎన్నికల నియమావళి పై సమీక్షా సమావేశంలో అధికారులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నమస్తే ఉదయం) జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఎన్నికల అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత ఎన్నికల నిర్వహణ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియామవళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు) యం. సి.సి. పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావలిని కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పక్కాగా అమలు చేయాలన్నారు.ఎన్నికల నిర్వహణకు జిల్లా నోడల్ అధికారులతో పాటు మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎస్.హెచ్.ఓ. లు అలాగే గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు విధులు సమర్థవంతంగా నిర్వహిస్తారన్నారు. ఎక్స్పెండిచర్ అధికారులు, సర్వే లైన్స్ టీమ్స్, తదితర బృందాలను కూడా నియమించి ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. వీరందరికీ ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని, ఏ చిన్న తప్పిదం జరగకుండా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ నేతల విగ్రహాలకు మాస్కులు వేయించాలని, పోస్టర్స్, బ్యానర్స్ గుర్తించి తొలగించాలన్నారు. సభలు, ర్యాలీలు, సమావేశాలకు అనుమతులు ఇవ్వడం, ప్రచార సమయం, అభ్యర్థుల ఖర్చు వివరాలు నమోదు చేయడం వంటి అన్ని విషయాలపై సమగ్రంగా దృష్టి సారించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరూ ఎన్నికలకు సంబంధించి ఏ పని చేసినా నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వివరాలను అందజేయాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగే విధంగా దృష్టి సారించాలన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకునే విధంగా చూడాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎంసిసి నిబంధనలు పాటించేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తుండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ గత ఎన్నికల అనుభవాలను, సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసే వరకు అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఆర్డీవో అలివేలు,డీఎస్పీ మొగులయ్య, డిపిఓ నాగేంద్రం, నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి: కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(నమస్తే ఉదయం)స్థానిక ఎన్నికలను విజయవంతం చేయుటలో రాజకీయ పార్టీలు సహకారంఅందించాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక ఎన్నికల నిర్వహణపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయభవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల కమిషన్మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ మరియు సర్పంచ్ ఎన్నికలను రెండు విడుతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ తదితర పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. అక్టోబర్ 9 న నోటిఫికేషన్ వస్తుందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ %- × %ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 23 న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ %- ××% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 27 న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11న ఓట్ల లెక్కింపు నిర్వహించబడుతుందని అన్నారు. సర్పంచ్ ఫేజ్ %- ×% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 31న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ఫేజ్ ఫేజ్ %- ××% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీవరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడంజరుగుతుందని, నవంబర్ 4న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు.ఎన్నికలలో తమ సహకారం అందించి ఈ స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకుతమ వంతు సహకారం అందించి స్థానిక ఎన్నికలు విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓకృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, కాంగ్రెస్ నుండి ఆవుల యాదయ్య, నవీన్ కుమార్, జంగారెడ్డి, బిఆర్ఎస్ నుండి సత్తు వెంకటరమణ రెడ్డి, మిట్టా జగదీశ్వర్, బిజెపి నుండి శ్రీరాములు, దేవేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మరణించిన బీఆర్ఎస్ నేత నర్సింహా మృతికి ప్రమాద భీమా రూ.2 లక్షల చెక్కు అందజేత

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్పల్లి, సెప్టెంబర్ 30 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినపల్లి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మీసాల నర్సింహా యాక్సిడెంట్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మృతుని కుటుంబానికి చెందిన మీసాల నర్సింహా కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ రూ.2 లక్షల చెక్కును మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా నరసింహ కుమార్తె ఎం. సుజాతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, సెక్రెటరి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.




పెద్ద తాళకుంట సమస్యలను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాసరెడ్డి

## పెద్ద తాళ్లకుంట మరింత అభివృద్ధి

### పాట్ల పేరుతో కబ్జాకు యత్నిస్తే సహించేది లేదు:
### జోనల్ కమీషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి.
### జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ లే ఔట్ అనుమతుల రికార్డులు పరిశీలిస్తామని హామీ.

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30(నమస్తే ఉదయం)అత్తాపూర్ డివిజన్ లోని హైదర్ గూడు పెద్ద తాళ్లకుంట పార్కును ప్రణాళిక బద్దంగా మరింత అభివృద్ధి చేయడానికి కావలసిన చర్యలు తీసుకోనున్నట్లు దక్షిణ మండలం జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పార్కు స్థలంలో పురాతన లే ఔట్ కు సబంధించి ప్లాట్లున్నట్లుగా చెబుతు కబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సోమవారం ఆయన పెద్ద తాళ్లకుంటను సందర్శించారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా స్థానికులు పెద్ద తాళ్లకుంటను కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని జోనల్ కమీషనర్ కి ఫిర్యాదు చేశారు. పార్కు స్థలంలో తమ ప్లాట్లు ఉన్నాయంటూ కబ్జా యత్నం చేస్తున్నారని అలాంటి వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. దాంతో స్పందించిన జోనల్ కమీషనర్ పార్కు స్థలాన్ని కబ్జాచేస్తే సహించేదిలేదని, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పాత లేఔట్లకు సంబంధించి జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ అనుమతుల రికార్డులు పరిశీలించనున్నట్లు తెలిపారు. పార్కులో వాకర్స్ తో పాటు ఆహ్లాదం కోసం వచ్చే ప్రజలకు కావలసిన సౌకర్యాలు మరింత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. రాజేంద్రనగర్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని స్థానిక నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ పర్యటనలో ఈ ఈ నరేందర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్, సామాజికవేత్త మ్యాడమ్ మధుసూదన్, బిజెపి నాయకులు ఎన్ మల్లారెడ్డి, ఎం కొమురయ్య, హరినాథ్, జయనంద్ రెడ్డి, ఎస్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన స్థానిక నాయకులు

## దుర్గామాత ఆశీస్సులతో ప్రజల సబిక్షంగా ఉండాలి:

### మాజీ సర్పంచ్ ఓరుగంటి కవిత



దుర్గామాత వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ కవిత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (పోచారం మున్సిపల్, కొర్రెముల ) సెప్టెంబర్ 30 ( నమస్తే ఉదయం ) దుర్గామాత అమ్మవారిలకు పూజలు చేయడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని గొర్రెల మాజీ సర్పంచ్ ఓరుగంటి కవిత వెంకటేష్ గౌడ్ అన్నారు. కుర్రములలో ఏర్పాటుచేసిన దుర్గామాత వేడుకల్లో పాల్గొని కవిత వెంకటేష్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భవాని మాటలు దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారని ఆలయ పూజారులు వ్యక్తపరిచారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ గార్డు ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన దుర్గాదేవి పూజలలో పాల్గొన్న వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యాసాగర్, ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ ఎం శ్రీనివాస్ యాదవ్ తదితరులు

## సెక్యూరిటీ గార్డ్స్ ఆధ్వర్యంలో దుర్గా మాతకు పూజలు

బుద్వేల్, సెప్టెంబరు 30 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ గార్డ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాజేంద్రనగర్ లో జరిగిన దుర్గామాత పూజా కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ హాజరయ్యారు. ఆయన తో పాటు జాయింట్ రిజిస్ట్రార్ డి.శివాజీ, అల్ యూనివర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ మజ్జిక శ్రీనివాస్ యాదవ్, వర్శిటీ ఎం ప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్ జయరాం. సెక్యూరిటీ గార్డుల సంఘం అధ్యక్షులు డి.సన్ని, ఎన్ రాము, వై.నర్సింహ్మా, ఎం.బాలయ్య, ఎం.హరిక్రిష్ణ, ఎ దశరథ్, డి.శ్రీను, డి. క్రిష్ణ, బి.అనిల్ కుమార్, షేక్ అమీర్ పాష, సి.నర్సింహ్మా, బి.ఎట్టయ్య తో పాటు ఉద్యోగ సంఘాల నాయకులు ఎం.రాజు, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాతను కొలవడంతో సకల సంపదలు కలుగుతాయి:

### మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపల్ ) సెప్టెంబర్ 30 ఘట్కేసర్ మున్సిపాలిటీలో విలీనం అయినా గ్రామలు ఎదులాబాద్, అంకుశపూర్ ఘనపూర్ లో ప్రతిష్ట చేసిన అమ్మవారి మండపాలను మంగళవారం ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ లు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ లిముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకల్లో చివరి రోజున 'సద్దుల బతుకమ్మ' లేదా 'పెద్ద బతుకమ్మ'గా గౌరమ్మను ఆరాధిస్తారు. ఈ ఏడాది ఆశ్వయుజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) తిథి సోమ, మంగళవారాల్లో ఉండడడంతో... కొన్ని ప్రాంతాల్లో సోమవారం, మరికొన్ని చోట్ల మంగళవారం సద్దుల బతుకమ్మను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్ద పళ్ళెంలో గుమ్మడి ఆకులు, రంగులు అద్దిన గునుగు పూలు, తంగేడు, ఇతర రంగురంగుల పూలతో బతుకమ్మను పేరుస్తారు. సద్దులను నైవేద్యం పెట్టి, పూజలు చేశారన్నారు. అనంతరం రాత్రి వరకూ ఆటపాటలతో అమ్మవారిని కొలిచి, బతుకమ్మలను నిమజ్జనం చేస్తారని తెలుపుతూ అక్క చెల్లెలు ఆట పాటలలో ఎన్ని బాధలు ఉన్న ఇలా అందరితో కలిసి ఆడటం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో కీసర గుట్ట ఆలయం ధర్మకర్త అమర్ సీనియర్ నాయకులు కందుల కుమార్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, మాజీ సర్పంచ్ వేముల మమతా మహేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, మాజీ వార్డు సభ్యులు వెంకట నారాయణ, వేముల పరమేష్ గౌడ్, విశ్వనాథ్, రాజేందర్, యుగేందర్, వివిధ హోదాలో ఉన్న నాయకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి:

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు

కూకట్పల్లి, సెప్టెంబర్ 30 (నమస్తే ఉదయం) దుర్గాదేవి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్ సెవెన్ హిల్స్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన చండీ హోమంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈఓ సత్యనారాయణ, పూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ హరి హర క్షేత్రం లో కొలువు దీరిన దుర్గా దేవి అమ్మ వారు



హరి హర క్షేత్రం లో కుంకుమార్చన లో పాల్గొన్న మహిళా భక్తులు

## రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన

బుద్వేల్, సెప్టెంబరు 30 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (హరి హర క్షేత్రం) లో మంగళవారం అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దుర్గాదేవి అమ్మ వారికి మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చన చేసి పూజలు చేశారు.

## రంగారెడ్డి డీఎంహెచ్ఓ గా డాక్టర్ కె లలితాదేవీ



బుద్వేల్, సెప్టెంబరు 30 (నమస్తే ఉదయం) : రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి గా డాక్టర్ కె లలితాదేవీ నియమితులైనారు. ఇప్పటి వరకు రంగారెడ్డి జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పనిచేసిన డాక్టర్ వెంకటేశ్వర్ రావు ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన స్థానంలో వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణిగా పనిచేస్తున్న డాక్టర్ కె లలితాదేవీ ని ప్రభుత్వం నియమించింది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699.** Cell: 9492148733